క్లుప్తంగా

ఉపాధ్యాయులు భావితరాలకు మార్గదర్శకంగా ఉండాలి



గుంటూరు ఎడ్యుకేషన్: ఉపాధ్యాయులు భావి తరాలకు మార్గదర్శకంగా ఉండాలని నాగార్జున ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం జేకేసీ కళాశాలరోడ్డులోని ఆర్వీఆర్ బీఈడీ కళాశాలలో 2023–25 బ్యాచ్ బీఈడీ విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ గద్దె మంగయ్య, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మోటూరి రవి కుమార్, ప్రొఫెసర్ వజ్జా రంగారావు, ఏఎన్‌యూ విశ్రాంత రిజిస్ట్రార్ రావెల సాంబశివ రావు పాల్గొన్నారు.

ఔషధ తయారీ రంగంలో ఉపాధి అవకాశాలు



గుంటూరు ఎడ్యుకేషన్: ఫార్మసీ పట్టభద్రులకు ఔషధ తయారీ రంగంలో ఉపాధి అవకాశాలు ఉన్నాయని హైదరాబాద్‌లోని ఫార్మావిజ్ ప్రతినిధి షేక్ ముబారక్ పేర్కొన్నారు. శనివారం అమరావతిరోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో ఫార్మసీ ప్రాక్టీసు, ఫార్మాస్యూటికల్ రెగ్యులేటరీ అఫైర్స్ విభాగాలు సంయుక్తంగా ఔషధ తయారీ రంగంలో ఉపాధి అవకాశాలపై సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, కరస్పాండెంట్ డాక్టర్ ఎస్. మధుసూదనరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవీ నాగభూషణం, ఫార్మా.డి డైరెక్టర్ పి. సీతారామయ్య, వైస్ ప్రిన్సిపాల్ ఏ.ప్రత్యూష, అసిస్టెంట్ ప్రొఫెసర్ సీహెచ్ ప్రసాద రావు పాల్గొన్నారు.

పది గంటల పని విధానం అన్యాయం

లక్ష్మీపురం: రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పది గంటల పని విధానం అమలు చేయాలనే విధానంపై భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు చల్లా చిన్నఆంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరు నగర సివిల్ సప్లయి శాఖ మహాసభలో శనివారం శాఖ మహాసభకు కోట్ల మరియదాసు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో నిరుపేదలైన పేద ప్రజల పక్షాన నిలబడి నివేసిన స్థలాల కోసం సమరశీల భూపోరాటాలు నిర్వహించి గూడు లేని పేద ప్రజలకు లక్షలాది ఎకరాలు భూమిని పంచిన పార్టీ సీపీఐ అని అన్నారు. సీపీఐ నగర కార్యదర్శి కొటా మాల్యాద్రి మాట్లాడారు. మహాసభలో నూతన కార్యదర్శిగా కోట్ల మరియదాసును ఏకగ్రీవంగాఎన్నుకున్నారు.

విద్యార్థినులు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి



గుంటూరు ఎడ్యుకేషన్: విద్యార్థినులు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీఆర్ జ్యోత్స్నకుమారి పేర్కొన్నారు. సాంబశివపేటలోని కళాశాలలో శనివారం స్టూడెంట్ టూ ఎంటర్‌ప్రెన్యూర్–జెమ్ పోర్టల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జ్యోత్స్నకుమారి మాట్లాడుతూ డిగ్రీ పట్టభద్రులైన విద్యార్థినులు ఉద్యోగ సాధనతో పాటు వ్యాపార, పారిశ్రామికవేత్తలుగా రాణించినట్లయితే ఆర్థిక స్వయం సమృద్ధి సాధిస్తారని, తద్వారా దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. జెమ్ పోర్టల్ ద్వారా బిడ్డింగ్స్ వేసే విధానాన్ని వివరించారు. కార్యక్రమంలో వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫౌండర్ చైర్మన్ రావూరి బాలరాజు, బిడ్ అలర్ట్ సంస్థ చైర్‌పర్సన్ షేక్ జానీమూన్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శైలజారాణి, ఐక్యూఏసీ కో–ఆర్డినేటర్ డాక్టర్ షాహెదా అక్తర్ పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర – ఆరోగ్య ఆంధ్ర పోస్టర్లు ఆవిష్కరణ




గుంటూరు మెడికల్: స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో డీఎంహెచ్‌ఓ డాక్టర్ కొర్రా విజయలక్ష్మి సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ స్వచ్ఛత, ప్లాస్టిక్ నిర్మూలన, ప్రత్యామ్నాయల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. స్వచ్ఛ ఆంధ్ర ఆరోగ్య ఆంధ్రపై పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ ఎ.శ్రావణ్ బాబు, సైమన్ రాజు, కృష్ణకుమారి, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మందులు పనిచేయటం లేదు..

- విచ్చలవిడిగా యాంటి బయాటిక్స్ వినియోగం
- అధిక వినియోగంతో ఇన్‌ఫెక్షన్లు
- యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్(ఏఎంఆర్)పై నేడు సీఎంఈ

గుంటూరు మెడికల్: ప్రస్తుతం యాంటిబయాటిక్స్ వినియోగం సాధారణ అయింది. ఏ ఒక్క అనారోగ్య సమస్యకైన తక్షణ ఉపశమనంగా వీటిని వాడుతున్నారు. మందులు దుకాణాలు, గ్రామీణ ప్రాంతాల్లో కొద్దిపాటి సేవలందిస్తున్న వారు కూడా యాంటిబయాటిక్స్ సిఫార్సు చేస్తుంటారు. ప్రజలు కూడా వీటిని వాడితేనే ఉపశమనం అన్నట్లు విచ్చలవిడిగా వినియోగిస్తున్నారు. చివరకు వ్యాధి నివారణకు పనిచేయాల్సిన యాంటిబయాటిక్స్ పనిచేయం లేదు. వ్యాధులను కలుగజేసే సూక్ష్మజీవులు యాంటీబయాటిక్స్‌కు లొంగక రోగ నిరోధకతను పెంపొందించుకుని యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్‌కు(ఏఎంఆర్)కు కారణమవుతున్నాయి. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ, క్లీనికల్ ఇన్‌ఫెక్షనస్ డిసీజెస్ సొసైటి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం గుంటూరు వైద్య కళాశాల జింకానా ఆడిటోరియంలో ఏఎంఆర్‌పై సీఎంఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.



ఏఎంఆర్ అంటే...

యాంటి బయాటిక్స్‌ను సరైన మోతాదులో, నిర్ధారించిన జబ్బులకు, వైద్యులు సూచించిన మేరకు కోర్సు పూర్తయ్యేవరకు వాడాలి. కొంత మంది ప్రజలు వైద్యులను సంప్రదించకుండా శాస్త్రీయ అవగాహన లేని నకిలీ వైద్యులు, మెడికల్ షాపుల వారిని సంప్రందించి యాంటీ బయాటిక్స్ కొని వాడుతున్నారు. ఫలితంగా వ్యాధులను కలుగజేసే వైరస్‌లు, బ్యాక్టీరియాలు, పారాసైట్‌లు, సూక్ష్మజీవులు రోగి నిరోధకతను పెంపొందించుకుని యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్(ఏఎంఆర్) కారణమవుతున్నాయి.

ఏఎంఆర్‌తో అనర్థాలు....

ప్రస్తుతం అందుబాటులో ఉన్న యాంటిబయాటిక్స్‌ను సక్రమంగా వినయోగించకుండా విచ్చలవిడిగా వాడేస్తున్నారు. అందువల్లే వ్యాధి సోకిన వ్యక్తికి యాంటి బయాటిక్స్ ఇచ్చినా వ్యాధి తగ్గేందుకు చాలా రోజుల సమయం పడుతుంది. కొన్ని సార్లు ఐసీయూల్లో ఎక్కువ రోజులు ఉంచి చికిత్స అందించినా రోగి కోలుకుని బయటకు రావటం చాలా కష్టంగా మారుతుంది. మందులు పనిచేయక పోవటంతో తీవ్రమైన ఇన్‌ఫెక్షన్ సోకి దీర్ఘకాలికంగా అనారోగ్యంతో బాధపడతారు. కొన్ని సార్లు మరణించవచ్చు. వినియోగం క్రమపద్ధతిలో జరిగేలా చూడకపోతే భవిష్యత్‌లో జబ్బులకు ఔషధాలు పని చేయక అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంది.

వ్యాధి సోకే భాగాలు.....

ఇన్‌ఫెక్షన్లు నూటికి 50 శాతం ఊపిరితిత్తుల్లో వస్తాయి. తదుపరి కిడ్నీలు, బ్రెయిన్, యూరినరి ట్రాక్ట్, చర్మం, ఇతర భాగాల్లో వ్యాధి ఇన్‌ఫెక్షన్లు సోకుతాయి.

కడుపులో ఇన్‌ఫెక్షన్లు రావడం ద్వారా అల్సర్లు ఏర్పడతాయి. క్యాన్సర్ బాధితులు, షుగర్ బాధితులు, కాలిన గాయాల వారిలో, మేజర్ ట్రామా బాధితుల్లో, హెచ్ఐవీ బాధితుల్లో సూక్ష్మ క్రిముల ద్వారా ఈ వ్యాధి త్వరితగతిన ఎక్కువ మందిలో వ్యాప్తి చెందుతుంది. కాళ్లల్లో పుండ్లు ఏర్పడి చీము పట్టి పరిస్థితి ప్రమాదంగా మారి కొన్ని సార్లు ఆపరేషన్‌ల ద్వారా ఆ గాయాలను తొలగించాల్సి వస్తుంది.

వైద్యుల సలహాలు తప్పనిసరి



ఇష్టానుసారంగా యాంటిబయాటిక్స్ వినియోగంతో కలిగే అనర్థాలపై వైద్యులకు అవగాహన కల్పించి తద్వారా ప్రజలను చైతన్య వంతుల్ని చేసేందుకు 20న గుంటూరులో రాష్ట్ర స్థాయి నిరంతర వైద్య విద్య కార్యక్రమం(సీఎంఈ) నిర్వహిస్తున్నాం. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నిపుణులైన వైద్యులు సీఎంఈకి వచ్చి ప్రివెన్షన్ ఆఫ్ ఏఎంఆర్, డయాగ్నోసిస్, మేనేజ్‌మెంట్, ప్రజెంట్ సెనీరియో, యాంటిబయాటిక్ సెలక్షన్ బెస్ట్ ఆర్ ఏఎంఆర్, ఇన్‌ఫెక్షన్ కంట్రోల్ బేసిక్స్ ఫర్ ఆల్, తదితర అంశాలపై వివరించనున్నారు. ప్రజలు భవిష్యత్తులో రాబోయే పెను ప్రమాదం నుంచి రక్షణ కోసం నేటి నుంచే వైద్యుల సలహాల మేరకు మాత్రమే యాంటిబయాటిక్స్ వాడాలి.

– డాక్టర్ కోగంటి కళ్యాణ్‌చక్రవర్తి, ఇన్‌ఫెక్షన్స్ స్పెషలిస్టు, సీఎంఈ కన్వీనర్, గుంటూరు.

వీధి వ్యాపారులకు గుర్తింపు కార్డు తప్పనిసరి

నెహ్రూనగర్: నగర పాలక సంస్థ పరిధిలో వీధి వ్యాపారులు ప్రతి ఒక్కరూ నగర పాలక సంస్థ జారీ చేసే గుర్తింపు కార్డు కలిగి ఉండాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గుర్తింపు కార్డు కోసం ఆదివారం నుంచి ఈ నెల 25వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. నగర నగర పాలక సంస్థ ప్రధాన, సర్కిల్ కార్యాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు.

అలరించిన నృత్య నీరాజనం

నగరంపాలెం: స్థానిక బృందావన్‌గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణం పద్మావతి కళ్యాణ వేదికపై శనివారం సాయంత్రం నాట్యాచారిణి కుబేరినీ శిష్య బృందం నృత్య నీరాజనం నిర్వహించారు. ఆలయ కమిటీ సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. చిన్నారులు పెద్ది శ్రేష్ఠ, పెద్ది సహన, నడింపల్లి ఆద్యాలు పలు కీర్తనలకు కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శించారు. ఏవీకే సుజాత వ్యాఖ్యాతగా వ్యవహరించారు. అనంతరం వాగ్దేవి గాన బృందం నిర్వాహకురాలు బి.శ్యామల ఆధ్వర్యంలో భక్తి సంగీత విభావరి ప్రేక్షకులను అలరించింది. వయోలిన్‌పై చావలి శ్రీనివాస్, మృదంగంపై కేవీ కిషోర్ వాయిద్యాన్ని అందించారు.

సంక్షేమ పథకాలు అందేలా హామీలు నెరవేర్చాలి

- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ఉమామహేశ్వరరావు
- ఏడో రోజుకు చేరిన ఇంజినీరింగ్ కార్మికుల సమ్మె



సమ్మెకు మద్దతు తెలుపుతున్న కౌలు రైతు సంఘం నాయకులు

లక్ష్మీపురం: మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులకు జీఓ 36 ప్రకారం వేతనాలు పెంచేదాక కలిసివచ్చే మున్సిపల్ కార్మిక సంఘాలను కలుపుకొని సమ్మె కొనసాగిస్తామని ఏపీ మున్సిపల్ వర్కర్స్– ఎంప్లాయిస్ ఫెడరేషన్(సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు అన్నారు. మున్సిపల్ కార్మికుల సమ్మెలో భాగంగా గుంటూరు హెడ్ వాటర్ వర్క్స్ తక్కెళ్లపాడు వద్ద చేపట్టిన నిరసన దీక్ష శనివారానికి ఏడో రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు జీతాల పెంపు, సమ్మె కాలం ఒప్పందాలకు జీఓలు ఇవ్వాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ఉద్యోగ విరమణ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలని ఏడు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తున్నన్న ప్రభుత్వం చోద్యం చూస్తుందని విమర్శించారు. ప్రభుత్వం వేతనాలు అతి తక్కువగా పెంచి చేతులు దులుపుకోవాలని చూస్తుందని, అందుకే అన్ని మున్సిపల్ కార్మిక సంఘాలతో చర్చిస్తున్నామని, కలిసి వచ్చే అన్ని సంఘాలను కలుపుకొని ఉద్యమాన్ని ఉధృతం చేయనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎలాంటి షరతులు లేకుండా వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. గత 17 రోజుల సమ్మె సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులు రిటైర్‌మెంట్ అయితే 10 సంవత్సరాలు సర్వీస్ ఉన్న కార్మికులకు రూ.75 వేలు రిటైర్మెంట్ బెనిఫిట్ కింద ఇస్తామని, మట్టి ఖర్చులు రూ.15 నుంచి రూ.20 వేలకు పెంచుతామని, ఎక్స్ గ్రేషియో రూ.5 లక్షల నుంచి రూ.7 లక్షలకు పెంచుతామన్నారని గుర్తు చేశారు. కాని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలకు జీఓలు ఇవ్వకుండా ఫైళ్లను పక్కన పడేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం వెంటనే ఆ హామీలకు జీఓలు జారీ చేయాలని గత సంవత్సర కాలంగా తిరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోలేదని చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి మున్సిపల్ కార్మికులకు జీఓ నంబర్ 36 ప్రకారం వేతనాలు పెంచాలని, గత సమ్మె కాలపు ఒప్పందాలకు జీవోలు జారీ చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటటీవ్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి మల్లికార్జున్ మాట్లాడుతూ హక్కుల కోసం ఉద్యమించడం తప్ప మరో మార్గం లేదన్నారు. మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు చేసే పోరాటాలకు పూర్తి సంఘీభావంగా నిలుస్తామని హామీ ఇచ్చారు. కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బొట్ల రామకృష్ణ మాట్లాడుతూ ఇచ్చిన హామీలకు జీఓలు ఇవ్వాలని సంవత్సర కాలంగా పోరాడుతుంటే ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏమిటని ప్రశ్నించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రంగాలలో కార్మికులను, రైతులను, ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, రూ.13 వేలతో ఒక సాధారణ కుటుంబం ఏ విధంగా జీవిస్తుందన్నారు. ఈ సమ్మెలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.ముత్యాలరావు, నగర అధ్యక్షులు పూనేపల్లి శ్రీనివాసరావు, ఇంజనీరింగ్ విభాగం నగర కో–కన్వీనర్ లలిత కుమారి, పాశం పూర్ణచంద్రరావు, బాషా, గాలి శ్రీనివాసరావు, వెంకటేశ్వరావు, సురేష్, పవన్, ఆర్ముగం, మురుగన్ పాల్గొన్నారు.

బాబు ష్యూరిటీ అంటేనే మోసం



స్కానర్‌ను ఆవిష్కరిస్తున్న అంబటి రాంబాబు, ఎమ్మెల్సీ ఏసురత్నం తదితరులు

వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు

పట్నంబజారు: బాబు ష్యూరిటీ అంటేనే మోసం చేయడం గ్యారంటీ అని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త అంబటి రాంబాబు విమర్శించారు. పశ్చిమ నియోజకవర్గంలోని 25వ డివిజన్‌లో శనివారం బాబు ష్యూరిటీ– మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పార్టీ నేతలు, కార్యకర్తలకు స్కానర్లు చూపి వాటిని ప్రజల వద్దకు ఏవిధంగా తీసుకెళ్లాలని అవగాహన కల్పించారు. ఈసందర్భంగా అంబటి రాంబాబు మాట్లాడుతూ కూటమి పాలనలో ఏడాది కాలంలో ప్రజలను నిలువెల్లా మోసం చేస్తూనే ఉన్నారని మండిపడ్డారు. ఇచ్చిన హామీలు అమలు పరచకుండా నిట్టనిలువునా ప్రజలను వంచించిన ఘనత కూటమి సర్కార్‌కు దక్కుతోందని పేర్కొన్నారు. కనీసం ఒక్క హామీ అమలు చేయలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం, బాబు సర్కార్ వ్యవహరిస్తుందని ధ్వజమెత్తారు. ఆ దిశగా ప్రజలను మోసం చేసిన తీరును వారికి వివరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం మాట్లాడుతూ పచ్చి అబద్ధాలతో గద్దెనెక్కిన చంద్రబాబు ప్రభుత్వం హామీలను పక్కన బెట్టి రాష్ట్రంలో వింత పాలన సాగిస్తుందన్నారు. హామీలు అమలు చేయకుండా ఇదేమని ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు, దౌర్జన్యాలు, దాడులతో భయభ్రాంతులకు గురిచేసే పరిస్థితి ఏర్పడిందని మండి పడ్డారు. ప్రజలను అన్ని విధాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్న చంద్రబాబు, కూటమి ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ చంద్రగిరి కరుణకుమారి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల రాజనారాయణ, పార్టీ నేతలు మామిడి రాము, పఠాన్ సైదా ఖాన్, ప్రభు పాల్గొన్నారు.

పసుపు రైతులకు న్యాయం జరిగింది

కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని



రైతులకు నమూనా చెక్కును అందజేస్తున్న మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, అధికారులు

గుంటూరు వెస్ట్: గత ఏడాది జనవరిలో దుగ్గిరాలలోని శుభం మహేశ్వరి కోల్డ్‌స్టోరేజీలో జరిగిన అగ్ని ప్రమాదం కారణంగా దారుణంగా నష్టపోయిన పసుపు రైతులకు కూటమి ప్రభుత్వం న్యాయం చేసిందని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. శనివాకం స్థానిక కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి పెమ్మసాని మాట్లాడుతూ ప్రమాదంలో 294 మంది రైతులు, 14 మంది ట్రేడర్‌లకు చెందిన 1.23 లక్షల పసుపు బ్యాగులు బూడిదయ్యాయన్నారు. దీని విలువ రూ. 45 కోట్లు అని తెలిపారు. అయితే రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల చొరవ, అధికారుల కృషితో సుమారు రూ. 36 కోట్లకు పైగా క్లయిమ్‌లు తెప్పించగలిగామన్నారు. ఈమొత్తం బీమా పరిహారంలో రూ. 20 కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లోకి వెళ్లగా, రూ. 4.75 కోట్లు ట్రేడర్లకు, మరో రూ. 10 కోట్లు శుభం మహేశ్వరి కోల్డ్‌స్టోరేజీ యాజమాన్యానికి విడుదలయ్యాయన్నారు. ఈసందర్భంగా మంత్రి పెమ్మసాని, జాయింట్ కలెక్టర్ ఎ.భార్గవ్ తేజ, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సిన్హా రైతులకు నమూనా చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో డీఆర్వో షేక్ ఖాజావలి, డీఎంఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబు, మార్కెటింగ్ శాఖ ఏడీ సత్యనారాయణ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

పది గంటల పని విధానం అన్యాయం

లక్ష్మీపురం: కూటమి ప్రభుత్వం పది గంటల పని విధానం అమలు చేయాలనే విధానంపై సీపీఐ సీనియర్ నాయకులు చల్లా చిన్నఅంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరు నగర సివిల్ సప్లయి శాఖ మహాసభలో శనివారం నిర్వహించారు.

స్మార్ట్ మీటర్లను ఉపసంహరించుకోవాలి

సీపీఐ నగర కార్యదర్శి మాల్యాద్రి




మాట్లాడుతున్న మాల్యాద్రి

లక్ష్మీపురం: కూటమి ప్రభుత్వ తీసుకొస్తున్న స్మార్ట్ మీటర్ల విధానాన్ని తక్షణమే ఉప సంహరించుకోవాలని సీపీఐ నగర కార్యదర్శి కొటా మాల్యాద్రి డిమాండ్ చేశారు. గుంటూరు శారదాకాలనీలో 50వ డివిజన్ శాఖ మహా సభ పూర్ణచంద్రరావు అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీలో భాగంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలను తగ్గిస్తామని చెప్పిన మాట తప్పకుండా అమలు చేయాలన్నారు. నాయకుడు ఆకిటి అరుణ్ కుమార్ మాట్లాడుతూ పార్టీ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం 54 డివిజన్ కార్యదర్శి రాగం నాగరాజు, 48వ డివిజన్ కార్యదర్శి ఎరిగినని వెంకటేశ్వరరావు మాట్లాడారు. మహాసభలో తొమ్మిది మందితో కమిటీని, కార్యదర్శిగా దండు రవీంద్రబాబును సహాయ కార్యదర్శిగా చింతల బ్రహ్మయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నగరంలో భారీ వర్షం





నెహ్రూనగర్: గుంటూరు నగరంలో శనివారం రాత్రి 7 గంటలకు భారీ వర్షం కురిసింది. సుమారు గంటన్నరకు పైగా వర్షం కురవడంతో నగరంలోని పలు వీధులు జలమయమయ్యాయి. మూడ వంతెనలు, నెహ్రూనగర్, అరండల్‌పేట, బ్రాడీపేట, మార్కెట్ సెంటర్‌లు జలమయం కావడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పలు ప్రాంతాల్లో వర్షపు నీరు రోడ్లపైకి రావడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.

ఔషధ రంగంలో ఉపాధి అవకాశాలు

గుంటూరు ఎడ్యుకేషన్: ఫార్మసీ పట్టభద్రులకు ఔషధ తయారీ రంగంలో ఉపాధి అవకాశాలు ఉన్నాయని హైదరాబాద్‌లోని ఫార్మావిజ్ ప్రతినిధి షేక్ ముబారక్ పేర్కొన్నారు. శనివారం అమరావతిరోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో ఔషధ తయారీ రంగంలో ఉపాధి అవకాశాలపై సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, కరస్పాండెంట్ డాక్టర్ ఎస్. మధుసూదన రావు, ప్రిన్సిపాల్ ఎంవీ నాగభూషణం పాల్గొన్నారు.

- గుంటూరు రూరల్: ఆర్‌వీఆర్‌జేసీ విద్యార్థి రూ.20 వేల పురస్కారం అందుకోవడం గర్వకారణమని ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షుడు డాక్టర్ ఆర్ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ మద్దినేని శనివారం తెలిపారు.

• తాగునీటితో ఆటలా!



రామిరెడ్డితోట రైల్వేట్రాక్ వెంబడి వాల్వ్ నుంచి వృథాగా పోతున్న తాగునీరు



17వ వార్డు చాకలి గుంట మెయిన్ వాల్వ్ పిట్ పగిలిపోవడంతో వృథాగా పోతున్న తాగునీరు

నెహ్రూనగర్: నగర ప్రజలు తాగునీటికి అల్లాడుతున్నారు. మరొక పక్క నీరు వృథా పోతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. ఇంజినీరింగ్ విభాగంలో అవుట్‌సోర్సింగ్ సిబ్బంది సమ్మెలో ఉన్నారు. తక్కెళ్లపాడు హెడ్ వాటర్ వర్క్స్‌లో ప్రైవేట్ వర్కర్లు పెట్టుకుని నగరానికి తాగునీటి సరఫరా చేస్తుంటే అధికారుల నిర్లక్ష్యంతో సరఫరా విషయంలో నిద్రవస్థలో ఉంటున్నారు. శనివారం 17వ వార్డులో చాకలి గుంట(గాంధీనగర్), మెయిన్ వాల్వ్ పిట్ పగిలిపోయిన 40 నిమిషాలు పాటు తాగునీరు వృథాగా పోయింది. అదే విధంగా రామిరెడ్డితోట రైల్వే ట్రాక్ వెంబడి(మణిపురం బ్రిడ్జి) కింద వాల్ పైపు నుంచి నీరు వదిలిన ప్రతిసారి తాగునీరు వృథాగా పోతున్నా పట్టించుకోలేదు.